తెలుగు డిజిటల్ పత్రిక

MEDIA

# వేద

(టీ మీడియా అనుబంధం)

అక్షరం ఆయుధం, వార్తే మార్గం

నిజం నిష్పక్షపాతం | సమాజం కోసం | 24/7 వార్తలు | డిజిటల్ యుగం | సత్యం మా లక్ష్యం

బుధవారం

జూన్ 4, 2025


## మరో 5 రోజుల్లో ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాలు

జూన్ 4: తెలంగాణలో ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలు మరో 5 రోజుల్లోనే వెల్లడించనున్నట్లు విద్యాశాఖ తెలిపింది. అంటే జూన్ 10వ తేదీలోపు ఫలితాలు విడుదల కానున్నాయి. జవాబు పత్రాల మూల్యాంకనం, స్కానింగ్ పూర్తి అయ్యాయి. ఫలితాల విడుదలకు తుది సాంకేతిక కసరత్తు జరుగుతుంది. ఫలితాలు రాగానే ఎంసెట్ కౌన్సెలింగ్, డిగ్రీ ప్రవేశాలు, ఇతర ఉన్నత విద్యా అడ్మిషన్ ప్రక్రియలు ప్రారంభమవుతాయి.

## ఈ 5 లావాదేవీలు చేస్తే మీకు ఐటీ నోటీసులు రావడం పక్కా..!

1. సేవింగ్స్ అకౌంట్‌లో రూ.10 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ డిపాజిట్/విత్ డ్రా/బదిలీలు చేస్తే బ్యాంకులు మీ వివరాలు ఐటీకి పంపుతాయి.
2. ఒక ఆర్థిక సంవత్సరంలో రూ.10 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ ఫిక్స్‌డ్ డిపాజిట్ పెడితే మీ వివరాలు ఐటీకి వెళ్తాయి.
3. క్రెడిట్ కార్డ్ ద్వారా అధికంగా ఖర్చు చేస్తే, ఆదాయం-ఖర్చు వ్యత్యాసం ఉంటే నోటీసులు రావచ్చు.
4. ఇల్లు, భూమి కొనుగోలు/అమ్మకం సమయంలో పెద్ద మొత్తంలో నగదు బదిలీ అయితే, నగదు ఎక్కడ నుంచి వచ్చిందో ఆధారాలు ఉంచుకోండి.
5. స్టాక్ మార్కెట్లు, మ్యూచువల్ ఫండ్స్, బాండ్స్‌లో పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెడితే, మీ ఆదాయం కంటే ఎక్కువైతే ఐటీ నిఘాలోకి వెళ్తారు.

**ఎలాంటి సమస్యలు రాకుండా ఉండాలంటే..**

- ✓ లావాదేవీల రికార్డులు భద్రపరచుకోండి
- ✓ ఆదాయానికి సంబంధించిన ఆధారాలు ఉంచుకోండి
- ✓ ఐటీ రిటర్న్స్ సకాలంలో దాఖలు చేయండి
- ✓ క్యాష్ కంటే డిజిటల్ లావాదేవీలకు ప్రాధాన్యత ఇవ్వండి

## మరికొన్ని గంటల్లో TG PGECET 2026 ఫలితాలు

జూన్ 5, శుక్రవారం మధ్యాహ్నం 3:30 గంటలకు ఫలితాలు విడుదల. జేఎన్‌టీయూహెచ్ అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్, కూకట్‌పల్లిలోని విజిటర్స్ లాంజ్‌లో ఫలితాలను వెల్లడించి చేస్తారు. మధ్యాహ్నం 3:15 గంటలకు తెలంగాణ ఉన్నత విద్యా మండలి అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులోకి వస్తాయి.

- మొత్తం దరఖాస్తుదారు : 26,077
- పరీక్షకు హాజరైనవారు : 23,637 (90.64%)
- పరీక్షలు జరిగిన తేదీలు : మే 29 - జూన్ 1, 2025
- ఫలితాల తనిఖీ : pgecet.tsche.ac.in



## "అమ్మో జూన్" అనే భయం వద్దు

**ఆర్థిక అవసరాలు ఇలా ఉన్నాయి:**

- పాఠశాలలు, కాలేజీలు మొదల – ఫీజులు, యూనిఫాం, పుస్తకాలు, హాస్టల్ ఖర్చులు
- వర్షాకాలం, సీజనల్ వ్యాధులు – వైద్య ఖర్చులు
- రైతులకు విత్తనాలు, ఎరువులు, సాగు ఖర్చుల భారం

**ఈ ఆర్థిక ప్రణాళికలు పాటించండి:**

- ఖర్చులను ముందుగానే గుర్తించి బడ్జెట్ తయారు చేయండి
- అనవసర ఖర్చులు తగ్గించండి, కొత్త దుస్తులు, టూర్లు వాయిదా వేయండి
- పాత పుస్తకాలు, అవసరమైతే మాత్రమే కొనండి
- అత్యవసర నిధి కోసం ప్రతి నెల కొంత డబ్బు జమ చేయండి

**ప్రైవేటు వడ్డీ వ్యాపారులకు దూరంగా ఉండండి:**

- బ్యాంకు రుణాలు, బంగారం తాకట్టు రుణాలు తీసుకోండి
- నకిలీ విత్తనాలు, అధిక పెట్టుబడుల బారినపడవద్దు
- అనుభవజ్ఞుల సలహాలు పాటించండి

**ఆరోగ్యం, భద్రత కోసం:**

- హెల్త్ పాలసీలు తీసుకోండి
- ప్రతి నెల ఆదాయంలో 10% అత్యవసర నిధిగా పెట్టుకోండి